# 11న ముక్తిమార్గ



భరతనాట్య కళాకారిణి గాయత్రి శ్రీరామ్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు : సింగపూర్‌కు చెందిన ప్రఖ్యాత భరతనాట్య కళాకారిణి గాయత్రి శ్రీరామ్ ఈనెల 11న స్థానిక రేస్‌కోర్సు రోడ్డులోని భారతీయ విద్యాభవన్‌లో ముక్తిమార్గ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అనన్య జీఎంఎల్ సాంస్కృతిక అకాడమీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోంది. కాగా 13న శ్రీపాత్రియ అకాడమీ నిర్వహణలో జేపీ నగర్‌లోని ఎంఎల్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లోనూ ఇదే ప్రదర్శన మరోసారి నిర్వహించనున్నారు. ఈ రెండు ప్రదర్శనలు ప్రేక్షకులకు ఉచితమని నిర్వాహకులు ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భక్తి, ముక్తి మార్గాలను మిళితం చేసి భరతనాట్య రూపాన్ని కల్పించిన గాయత్రి ఈ ప్రదర్శన ఇచ్చేందుకు సింగపూర్‌నుంచి విచ్చేయనున్నారు. ఇప్పటికే ఆమె పలు దేశాలలో ప్రదర్శనలు చేశారు. వివరాల కోసం 080-4018 2222కు సంప్రదించాల్సి ఉంటుందని తెలిపారు.